01ATP22F_01ATP22F.qxd 22-08-2023 PM 11:37 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 23 ఆగస్టు 2023 పేజీలు : 04

మీ సొంత గ్రామం తోపుదుర్తిలోనే

480 దొంగ ఓట్లు తేలాయి.. దీనికేమంటావ్ ప్రకాష్‌రెడ్డి

- 12 వేలకుపైగా దొంగ ఓట్లపై ఆధారాలతో సహా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం
- నీ మాటలు వింటుంటే.. అసలు నువ్వు చదువకున్నావా అనే అనుమానం కలుగుతోంది
- ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం
- ఇంటింటా సర్వేకి ఇక మూడు రోజులే ఉంది.. అప్రమత్తంగా ఉండండి
- పార్టీ నాయకులకు పరిటాల సునీత దిశా నిర్దేశం

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

దొంగ ఓట్ల విషయంలో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే అసలు ఆయన చదువుకున్నారో లేదో అనే అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. తాము 12 వేలకుపైగా దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని దీనిపై విచారణ చేయాలని కోరామని పరిటాల సునీత వివరించారు. అనంతపురం నగరంలోని తన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా వెరిఫజకేషన్ ఇంటింటా సర్వే గడువు ఈ నెల 25వరకు పెంచిన నేపథ్యంలో ఆమె పార్టీ నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు రాప్తాడు నియోజకవర్గంలో 87 శాతం సర్వే పూర్తయిందని ఇంకా 37వేల మంది ఓటర్లకు సంబంధించి వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. ఇక సమయం కూడా మూడు రోజులు మాత్రమే ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులంతా అప్రమత్తమై ఎక్కడైనా దొంగ ఓట్లు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అన్ని ఆధారాలు సేకరించాలని వాటితో కలెక్టర్‌కు ఫిర్యాదు చేద్దామని సూచించారు. కలెక్టర్ నుంచి స్పందన లేకపోతే ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని పరిటాల సునీత నాయకులతో అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద సునీత తీవ్రంగా స్పందించారు. మీ స్వగ్రామంలో తోపుదుర్తిలోనే 480 ఓట్లు నకిలీవి తేలాయని ఎక్కడో ప్రొద్దుటూరులో ఉన్న వారి ఓట్లు తోపుదుర్తిలోకి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పైగా బిఎల్‌ఓలు ఇంటింటా సర్వే చేస్తే మీ సోదరుడు రాజశేఖర్‌రెడ్డి వారిని బెదిరిస్తున్నారని వారిని సర్వే చేయనీకుండా అడ్డుకుంటున్నారని కావాలంటే ఈ విషయంపై అధికారులు విచారణ చేయాలని పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకా ఏం కావాలని ప్రశ్నించారు. ఇక ఆత్మలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాయా అంటూ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉంటే ఆయన అజ్ఞానం బయటపడ తోందన్నారు. వాస్తవంగా రాప్తాడు నియోజకవర్గంలో కేవలం చనిపోయిన వారివి మాత్రమే దొంగ ఓట్లు లేవని, డబల్ ఓట్లు, మైగ్రేటెడ్ ఓట్లు ఉన్నాయని వీటన్నింటిపై తాము ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అజ్ఞానంతో గట్టిగా చెబితే అబద్దాలు నిజాలు కావని పరిటాల సునీత వ్యాఖ్యానించారు.

రాప్తాడులో చనిపోయిన వారి ఆత్మలు తమ ఓట్లు తొలగించమని దరఖాస్తు చేసుకుంటున్నాయి

- సునీత ఆధ్వర్యంలో 20 కంప్యూటర్లు పెట్టుకుని ఆపరేటర్లను ఏర్పాటు చేసుకుని ఓట్లు తొలగించడమే లక్ష్యంగా నాలుగు నెలలుగా పని చేస్తున్నారు..
- అధికారులు దొంగ ఓట్లకు సహకరిస్తున్నారంటూ మాట్లాడుతున్నారు..
- వీరి అక్రమాలు,ఆగడాలు రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్దాం..- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలో చనిపోయిన వారి ఆత్మలు తమ ఓట్లను తొలగించాలంటూ పరిటాల సునీత ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొంగ ఓట్లు తొలగించాలనే డిమాండ్‌తో పరిటాల సునీత, మా ఓట్లు తొలగించారంటూ పయ్యావుల కేశవ్.. జిల్లాలో ఏదో జరిగిపోతున్నట్లు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. పరిటాలసునీత మంత్రిగా ఉన్న సమయంలో 2019 ఎన్నికలకు ముందు 17వేల దొంగ ఓట్లు ఎక్కించారని అధికారులకు ఫిర్యాదు చేస్తే సరిగా స్పందించలేదన్నారు. దొంగ ఓట్లను ఆమె మామ ఎక్కించారా.. తమ్ముళ్లు ఎక్కించారా.. బంధువులు ఎక్కించారా..? ఆమె మంత్రిగా ఉన్న సమయంలో కర్ణాటకకు చెందిన అనేక మంది ఓ ట్లను రామగిరి మండలంలో ఎక్కించారని నేను స్వయంగా అప్పట్లో ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేశా, ఈ రోజుకు ఆ ఓట్లను తొలగించలేదు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎలక్షన్లలో ఓట్లు వేసిన చాలా మంది పేర్లు రామగిరి మండలంలోని ఓటర్ల జాబితాలో ఉన్నాయన్నారు. పరిటాల సునీత ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పరిటాల భవనంలో 20 కంప్యూటర్లు పెట్టుకుని ఆపరేటర్లను ఏర్పాటు చేసుకుని ఓట్లు తొలగించడమే లక్ష్యంగా నాలుగు నెలలుగా పని చేస్తున్నారన్నారు. 17వేల ఓట్లు తొలగించారంటూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. ఇవన్నీ కూడా అభ్యంతరాలు తెలుపుతూ దరఖాస్తు చేసుకున్న ఓట్లు కాదు.. తామంతకు తాము దొంగ ఓట్లు మని తమను తొలగించాలంటూ వచ్చిన దరఖాస్తులు. కొన్ని కంప్యూటర్ల ద్వారానే వేలదరఖాస్తులు ఎలా చేసుకున్నారు.. దీని వెనుక ఉన్న కుట్రను వెలికి తీయాలన్నారు. 120 ఇళ్లు ఉన్న వెంకటాపురంలో 600 ఓట్లు ఉన్నాయి. మీరు నిజంగా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటే మీరు చేసిన మంచిని చెప్పుకోండి. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్న 25 ఏళ్లలో ఏమేమి అభివృద్ధి చేశారో చెప్పులు అరిగేలా ఇల్లిల్లు తిరిగి చెప్పుకోండి. అంతేకాని ఆడలేని మధ్యలోనే ఓడు అన్న చందంగా గెలవడానికెఇ అవకాశం లేదని పారిపోయిన ఈ రోజు మళ్లీ వచ్చి దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారన్నారు. మహానటి తన నటనను అందరి ముందు ప్రదర్శించబోతోంది. ఉన్న ఓ ట్లను తొలగించాలని ప్రయత్నం చేస్తే ప్రజలు మరోసారి బుద్ధిచెబుతారన్నారు. ఇష్టపికైనా సిగ్గుమాలిన చర్యలు మానుకుని పద్ధతిగా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నడుచుకోండి. అతేకానీ మీ ఇంట్లో 10 కంప్యూటర్లు పెట్టుకుని ఓట్లు తొలగించాలంటూ దరఖాస్తు చేస్తే మాత్రం ఎన్నికల కమిషన్‌ను కలిసి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

డిసెంబర్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి

- అభివృద్ధి పనుల్లో పురోగతి సాధించకపోతే చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, నాడు – నేడు, గడపగడపకు మన ప్రభుత్వం, తదితర పనులను డిసెంబర్ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో పంచాయతీరాజ్ శాఖ కింద చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు, నాడు – నేడు పనులు, గడపగడపకు మన ప్రభుత్వం పనులు, తదితర అంశాలపై డిఇలు, జెఇలు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ కింద చేపట్టిన హౌసింగ్, ప్రాధాన్యత భవనాలు, నాడు – నేడు పనులు, గడపగడపకు మన ప్రభుత్వం పనులు అత్యంత ముఖ్యమైనవన్నారు. ఇందుకోసం ఎంతో అనుభవం వున్న అధికారులు అర్థం చేసుకుని పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సోమవారం డివిజన్ వారిగా పనుల పురోగతిపై రిపోర్టులు అందించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలపైన గ్రామ సచివాయాలకు సంబంధించి 432 భవనాలు మంజూరు కాగా ఇందులో 277 భవనాలు పూర్తి కాగా మిగిలినవి నిర్మాణంలో వున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి 361 భవనాలు మంజూరు కాగా 240 భవనాలు పూర్తి కావడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లకు సంబంధించి 270 భవనాలు మంజూరు కాగా 132 భవనాలు పూర్తికాగా మిగిలిన సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లీనిక్‌ల భవనాలు వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రతి వారం లక్ష్యం నిర్దేశించిన భవన నిర్మాణాలు లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద 1220 పనులు మంజూరు కాగా 1096 పనులు గ్రౌండ్ కావడం జరిగిందని అందులో 306 పనులు పూర్తికాగా మరో 500 పనులు పురోగతిలో వున్నాయని, అధికారులు నిత్యం మానిటర్ చేస్తూ కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గత వారం 128 పనులు పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశిస్తే 32 పనులు మాత్రమే పూర్తి చేశారని, ఇది ఎంత మాత్రం తగదని, సకాలంలో పురోగతి సాధించి పనులు పూర్తిచేయాలన్నారు. మంజూరైన 30 రోజుల్లో పనులు ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ఎంపి ల్యాండ్‌కు సంబంధించి మంజూరైన పనులు గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో పని చేయించాలని, కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కుషాన్‌జైన్, సిపిఒ ప్రశాంత్‌కుమార్, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, పిఆర్ ఈఈ శంకరయ్య, డిఇలు, జెఇలు, పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం నిధులను స్వాహా చేసిన సీఎం జగన్

- మూడు నెలలు అయినా అందని ఉపాధి హామీ బిల్లులు
- జగన్‌కి పాలన రాదు.. రాష్ట్రపతిపాలన కావాలి - టిడిపి సీనియర్ నేత పిజెఆర్

మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వం నిధులను జగన్ స్వాహా చేసాడని గుంతకల్లు నియోజకవర్గం పిజెఆర్ ట్రస్టు అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. వలసల నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కొన్ని కోట్లు ఖర్చు పెట్టి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రజలకు ఉపాధి పథకాన్ని అమలు చేసింది. ఈ పథకం ద్వారా ప్రజలు వలస పోవడం తగ్గిందని చెప్పవచ్చు. కానీ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉపాధిహామీ పథకానికి తూట్లు పడుతుంది. వివరాల్లోకి వెళితే.. పామిడి మండల పరిధజలోని పలు గ్రామాలలో మూడు నెలలు అవుతున్నా ఉపాధిహామీ పథకం ద్వారా రావాల్సిన నగదు బిల్లు ఇప్పటి వరకు అందలేదని వైసీపీ ప్రభుత్వంపై అధజకారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. గ్రామాలలోని ప్రజలు మూడు కిలోమీటర్ల మేర కాలినడకన నడిచి ఉపాధిహామీ పతకం ద్వారా పని చేసినప్పటికీ మూడు నెలలు అయినా బిల్లులు అందకపోవడం ఏంటని ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి సంపాద వనరులు లేక కేంద్ర ప్రభుత్వ నిధులను స్వాహా చేస్తున్నారన్నారు. జగన్ సలహా దారులు సిఎంకి చెప్పాలికదా పేద ప్రజల సొమ్మును స్వాహా చేయకూడదు అని అన్నారు. అరకొర రత్నాలతో ప్రభుత్వం నడుపుతున్నారన్నారు. మద్యపాన నిషేదం రత్నం మరిచారన్నారు. జగన్‌రెడ్డికి పాలించడం రాదని రాష్ట్రపతి పాలన కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనాన్రు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో, పంచాయితీ ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థుల ఘన విజయమే సార్వత్రిక ఎన్నికలలో కూడా తెదేపా హవా అన్నారు. రాష్ట్రంలోనే పలు మండలాలలో అందని ఉపాధిహామీ బిల్లులు ఉన్నాయని పది రోజులలో ఉపాధిహామీ బిల్లులు అందకపోతే తేదేపా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఎంపిడిఓ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.

అధికార వైకాపాలో మున్సిపల్ ముసలం

- అవిశ్వాస తీర్మాణానికి సిద్ధమవుతున్న సభ్యులు - విహార యాత్రకు తరలి వెళ్లిన మున్సిపల్ కౌన్సిలర్లు
- ఎమ్మెల్యే పార్టీ ఆదేశాలే శిరోధార్యం - మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాధిక్

విహార యాత్రకు బయల్దేరిన అధికార పార్టీ కౌన్సిలర్లు

కదిరి టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

అధికార పార్టీ వైకాపాలో మున్సిపల్ ముసలం పుట్టింది. ప్రభుత్వం కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి కాలం రెండున్నర సంవత్సరం పూర్తి అయినందున వారిని తొలగించి తమకు అధికార పీఠం అప్పగించాలని కోరుతున్నారు. ఇందుకోసం రెండున్నర సంవత్సరం నిబంధన ఉపయోగించుకుంటూ అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టేందుకు సిద్ధపడుతున్నారు. కదిరి మున్సిపాలిటీ అధికార పార్టీ 16 మంది కౌన్సిలర్లు విహార యాత్రకు తరలి వెళ్లారు. మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు అయ్యే సమయంలో చైర్మన్ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొందని అప్పట్లో పార్టీ ఆదేశాల మేరకు మద్దతు తెలిపామని, రెండున్నర సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మరొకరికి అవకాశం కల్పించాలని కౌన్సిలర్లు కోరుతున్నారు. కదిరి మున్సిపాలిటీ చైర్మన్ మైనార్టీ వర్గానికి కేటాయించడంతో ఆ వర్గానికి చెందిన పరికి నజీమున్నీసా పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకార సమయంలో రెండున్నర సంవత్సరాల నిబంధన అంశాన్ని ప్రస్తావించలేదని చైర్‌పర్సన్ ఒకవైపు తెలుపుతుండగా మరోవైపు మైనార్టీ వర్గానికి చెందిన మరొకరికి అవకాశంకల్పించే విధంగా కృషి చేస్తామని అధికార పార్టీ కౌన్సిలర్ మీడియాకు తెలిపారు. పట్టణంలో మాత్రం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తే చైర్‌పర్సన్ కావడంతో మరొకరికి అవకాశం ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో తెలపాల్సిన అవసరం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ మున్సిపాలిటీలో అధికార పార్టీకి అసంతృప్తుల లొల్లి ఇబ్బందిగా మారింది. మున్సిపల్ పాలక వర్గం కొలువు తీరిన సమయంలో చైర్మన్ పదవి దక్కించుకునేందుకుగాను ఏకాభిప్రాయం కోసం తొలి రెండున్నర సంవత్సరం ఒకరు.. ఆ తర్వాత రెండున్నర సంవత్సరం తరువాత ఒకరు చైర్మన్ అయ్యేలా వైకాపా పార్టీ అధిష్టానం తెలిపిందని అసమ్మతి కౌన్సిలర్లు తెలుపుతున్నారు. అయితే పదవి అనంతరం దిగిపోయేందుకు చైర్మన్ అంగీకరించడం లేదన్న ఆలోచనతో అధికార పార్టీ కౌన్సిలర్లు విహార యాత్రకు తరలివెళ్లి క్యాంపు రాజకీయాలకు తెరలేపారు.

విహార యాత్రకు తరలిన కౌన్సిలర్లు :

మున్సిపల్ చైర్మన్ పదవి మరొకరికి అవకాశం కల్పించాలని అధికార పార్టీ కౌన్సిలర్లు దాదాపు 16 మంది మంగళవారం విహార యాత్రకు తరలి వెళ్లారు. త్వరలోనే కదిరి మున్సిపాలిటీ ప్రజలకు శుభవార్త తెలియజేస్తామని వారు తెలిపారు. మైనార్టీ వర్గానికి చెందిన మహిళకే చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పిస్తామని ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు.

ఎమ్మెల్యే, పార్టీ ఆదేశాల శిరోధార్యం : మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్

ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, వైకాపా పార్టీ హై కమాండ్ ఆదేశాలే తమకు శిరోధార్యమని ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్ ప్రభాతవార్తతో తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. తమకు పార్టీలో ఎలాంటి వర్గపోరు లేదని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకార సందర్భంలో రెండున్నర సంవత్సరాల నిబంధన ప్రస్తావించలేదని అయితే, కొంత మంది కౌన్సిలర్లు ఈ నిబంధనను త్వరపైకి తెస్తున్నారని తెలిపారు. పార్టీ నిర్ణయాలను శిరసా వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

బిరబిరా పరుగులిడుతున్న కృష్ణమ్మ..!

రాగులపాడు లిఫ్ట్ నుండి 3 పంపుల ద్వారా కాలువకు విడుదలవుతున్న కృష్ణా జలాలు

- హంద్రీనీవా కాలువలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణా జలాలు
- రాగులపాడు 8వ లిఫ్ట్‌లో ప్రారంభమైన నీటి పంపింగ్
- బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు నీటి విడుదల
- మూడు పంపులతో దాదాపు 1,000 క్యూసెక్కుల నీరు ఎత్తిపోత

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాయలసీమకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా కాలువలో బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతోంది. ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్ద హంద్రీనీవా కాలువపై ఏర్పాటు చేసిన 8వ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌కు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో నీరు చేరగా అక్కడి నుండి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు 3 ప ంపుల ద్వారా దాదాపు 1,000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. నీటి మట్టం పెరిగేకొద్ది ఒక్కొక్కటిగా పంపులను ఆన్ చేయడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈనెల 16వ తేదీన కర్నూల్ జిల్లా మల్యాలవద్ద నుండి కాలువకు నీటిని విడుదల జరుగగా గత ఏడాది జూన్ 20న నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం పత్తికొండ నన్నురాలవద్దగల 7వ లిఫ్ట్‌లో కూడా 6 పంపు నడుస్తుండగా అక్కడి నుండి 8వ లిఫ్ట్‌కు 2,200 క్యూసెక్కుల మేర నీరు వస్తుండగా ఆ నీటిని తోడి బెలుగుప్ప మండలంలోని 1.69 టీఎంసీల సామర్థ్యంగల జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంలో నింపడానికిగాను కాలువకు వదులుతున్నారు.

చెరువులకు నీరిస్తాం..రైతులు సద్వినియోగం చేసుకోవాలి:

హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీరిస్తామని రైతులు సద ్వినియోగం చేసుకోవాలని హంద్రీనీవా ఇఇ రామక్రిష్ణయాదవ్ తెలిపారు. రాగులపాడు పంప్‌హౌస్‌వద్ద ఉదయం జీడిపల్లి జలాశయానికి నీటి విడుదల అనంతరం విలేఖరులతో మాట్లాడారు. తొలుత 2 పంపుల సామర్థ్యంతో ప్రారంభించి ఇప్పుడు 6 పంపుల ద్వారా 2,200 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లాలోని 144 కిలోమీటరువద్దకు నీరు ప్రవేశించిందన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు జీడిపల్లి జలాశయానికి చేరుతుంది. జీడిపల్లి జలాశయం నింపిన తరువాత బెలుగుప్ప ప్రాంతంలోని ఉరవకొండ ప్రాంతంలోని చెరువులన్నింటికీ నీటిని విడుదల చేయడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హంద్రీనీవా ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న కృష్ణా జలాలు

డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణాలు చేపట్టని ప్రభుత్వం:

కాలువకు గత 11 సంవత్సరాలుగా కృష్ణా జలాలు వస్తున్నా పెండింగ్‌లోవున్న డిస్ట్రిబ్యూటీరీలు, పిల్ల కాలువల నిర్మాణాలు పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం

మిగతా 3లో...

పాడిగింపా.. తొలగింపా..

- నామినేటెడ్ పదవులపై కొనసాగుతున్న ప్రతిష్టంభన



అనంతపురం సిటీ, ఆగస్టు 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన పలు కార్పోరేషన్ చైర్మన్ పదవులతోపాటు నామినేటెడ్ పోస్టుల్లో చేపట్టిన నియామకాల పదవీ కాలం ముగియడంతో పాతవారిని కొనసాగించడమా వారిని తొలగించి కొత్తవారికి అవకాశం కల్పించడమా అన్న ప్రతిష్టంభన గత కొంత కాలంగా వైసీపీ నేతల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో ఎన్నడూ లేని రీతిలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక న్యాయం పేరిట అనేక వర్గాలకు చెందిన నాయకులకు, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించారు. అందులోభాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో సైతం పలు కార్పోరేషన్లకు చైర్మన్లుగా పలువురిని నియామకం చేపట్టారు. ఇటీవల ఆయా నియామకాలకు సంబంధించి పదవీ కాలం పూర్త అయింది. మరో కొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాతవారిని కొనసాగిస్తే బాగుంటుందా, లేదంటే కొత్తవారికి అవకాశం కల్పిస్తే బాగుంటుందన్న చర్యలు తాడేపల్లి కేంద్రంగా కీలక నేతలు జరుపుతున్నారు. తమనే కొనసాగించాలని పాత చైర్మన్లు ప్రయత్నాలు ఒకవైపు చేసుకుంటుంటే మరోవైపు ఆశా వహులు కూడా తమకు ఒక అవకాశం కల్పించాలని ముఖ్య నేతలను విన్నవించుకుంటున్నారు. ప్రధానంగా పార్టీ ఆవిర్భావం నుంచి పని చేసిన నేతలకు సామాజిక న్యాయం పేరిట అవకాశాలు కల్పించలేని పరిస్థితి గతంలో ఏర్పడినందున ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి అవకాశం కల్పించాలని పలువురు నేతలు కోరుతున్నారు. ఒకటిరెండు రోజుల్లో పాతవారిని తొలగించడమా.. కొనసాగించడమా అన్న అంశంపై స్పష్టత వస్తుందని పార్టీ ముఖ్య నేతలు, ఆశా వహులకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా మరోమారు వైసీపీలో నామినేటెడ్ పదవుల కోసం ఆశావహుల్లో ఆశలు రేకెత్తిస్తోంది.

02ATP22_02ATP22.qxd 22-08-2023 PM 11:43 Page 1

వైసిపి నాయకున్ని కలిసిన సర్పంచు

వేణురెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఉపేంద్రరెడ్డి

హిందూపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డిని మంగళవారం పార్టీ కార్యాలయంలో హిందూపురం రూరల్ చలివెందుల పంచాయతీ నూతన సర్పంచు ఉపేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. చలివెందులలో ఇటీవల జరిగిన సర్పంచు ఉప ఎన్నికల్లో ఉపేంద్రరెడ్డి విజయం సాధించడంతో ఆయన వేణురెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయక కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మండలకన్వీనర్ శ్రీరామ్‌రెడ్డి, వైకాపానాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళను కుటుంబసభ్యులకు అప్పగించిన పోలీసులు

మహిళను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలోని రక్ష అకాడమి సమీపంలో ఓ మహిళ ఒంటిపై నగలు వేసుకుని ఒంటరిగా బాగేపల్లి వైపు వెళుతుండడాన్ని గుర్తించిన చిలమత్తూరు పోలీసులు ఆమెను విచారించి తిరిగి ఆమె కుటుంబసభ్యులకు అప్పగించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. ఓ మహిళ ఒంటరిగా వెళుతున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు ఆమెను విచారించగా తన పేరు పి.అశ్విని అని తన భర్త పేరు మంజునాథ్ అని తమది ముదిరెడ్డిపల్లి గ్రామమని తెలిపిందన్నారు. దీంతో చిలమత్తూరు పోలీసులు హిందూపురం ఒన్‌టౌన్ పోలీసులకు తెలపగా వారు అశ్విని మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు అందిందని ఆమె బంధువులను చిలమత్తూరు పోలీసుస్టేషన్‌కు పంపిస్తామని తెలిపారన్నారు. అనంతరం అశ్విని అన్న నాగరాజు వారి బంధువులు చిలమత్తూరు పోలీసుస్టేషన్‌కు రాగానే వారిని విచారించి తగు కౌన్సెలింగ్ ఇచ్చి అశ్వినిని అప్పగించారు.

ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

ఎంపికైన జట్టుతో అసోసియేషన్ సభ్యులు

హిందూపురం టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్థానిక ఎంజిఎం పాఠశాల మైదానంలో మంగళవారం సత్యసాయి జిల్లా అండర్-20 ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేశారు. త్వరలో జరిగే జోనల్‌స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్, కార్యదర్శి మహమ్మద్ సలీం, కోశాధికారి శేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్ల సమస్యలపై కమిషనర్‌కు వినతి

అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎటియుపియుసి అనుబంధంగా ఉన్న గ్రామ పంచాయితీ శానిటరీ వర్కర్స్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై విజయవాడలోని పంచాయితీరాజ్ కమిషనర్‌కు యూనియన్ నాయకులు వెళ్లి వినతిపత్రం అందజేశారు. గ్రీన్ అంబాసిడర్లకు కొన్ని నెలల తరబడి వారికి గౌరవ వేతనం అందక పోవడంతో వారి జీవన విధానం కష్టతరంగా మారిందని, వారి సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో వినతిపత్రాన్ని కమిషన్‌కు అందజేశారు.

ఆసుపత్రిలో సుఖ ప్రసవం

ఆసుపత్రిలో ప్రసవం చేస్తున్న దృశ్యం

అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త

అగళి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం చేసినట్లు డాక్టర్ గాయత్రి తెలిపారు. మారుమూలప్రాంతమైన ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా ప్రసవానికి అనుకూలంగా లేదన్న నెపంతో కర్ణాటక, శిర, తుమకూరుకు ఇక్కడి వారు వెళ్లేవారు. అలా కాకుండా ఆసుపత్రి సేవలు 24 గంటలు కావడంతోపాటు నార్మల్ డెలివరీనీ గర్భిణీకి చేసినట్లు డాక్టర్ శివానంద, గాయత్రిలు తెలిపారు. ఈ సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

శ్రావణమాసం మొదటి మంగళవారం స్వామికిప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజినేయస్వామి ఆలయంలో శ్రావణ మాసం మొదటి మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయప్రధాన అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామివారికిపన్నీటిస్నానాలు ఆచరించి వేద మంత్రాలతో, కుంకుమార్చన, తమలపాకు పూజలు చేసి భక్తుల దర్శనార్థం ఆలయంలో కొలువై ఉంచామని వారు తెలిపారు. భక్తాదులకు ప్రత్యేక దర్శనం, సర్వదర్శనం అందుబాటులో ఉంచామని ఆలయ ఈఓ నరసిహారెడ్డి తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తాదులకు అన్ని సౌఐకర్యాలు ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు. భక్తులు మాట్లాడుతూ.. ఆంధ్ర, కర్ణాటక సమీపంలోగల కర్ణాటక సరిహద్దులో రహదారి సక్రమంగా లేని కారణంగా వాహన దారులుపలు ఇబ్బందులకు గురవుతున్నారని, కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకుని రహదారి మరమ్మత్తులు చేయలాని భక్తాదులు కోరుతున్నారు.

డొక్కు బస్సులే దిక్కా..!

- సర్వ సభ్య సమావేశంలో సూటి ప్రశ్న
- అగళి ఆసుప్తరి 24 గంటలూ పని చేస్తుంది.. డాక్టర్

ఉపాధిహామీలో అడిగిన వారందరికీ పనులు అంటారు.. కోడిపల్లి పంచాయితీలో పనులే కానరావే.. ఎంపిపి రేణుకా కామరాజు

అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ నరేంద్ర కుమార్, ఎంపిపి రేణుకా కామరాజు

20, 30 ఏళ్లు దాటిన కాలం చెల్లిన బస్సులే దిక్కా.. నూతన బస్సులు వేసి మండలం నుంచి జిల్లా కేంద్రానికి, నియోజకవర్గ కేంద్రానికి బస్సులు తిప్పాలని మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యులు కోరగా, అందుకు స్పందించిన ఆర్టిసి అధికారి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల క్రితం కొన్న బస్సులు కొన్న మాట నిజమని, ఉన్నవాటిని తిప్పుతున్నామని ముక్త సరగా సమాధానం ఇచ్చారు. మంగళవారం ఎంపిపి రేణుకా కామరాజు అధ్యక్షతన మండల సర్వసబ్య సమావేశం జరిగింది. వ్యవసాయ అధికారి శేఖర్‌నాయక్ మాట్లాడుతూ.. మండలానికి దిగుబడి ఆధారిత ఇన్సురెన్స్ 2.25 కోట్లు రైతులకు విడుదలైందని తెలిపారు. రైతులు క్రాప్ బుకింగ్ చేసుకుంటేనే ప్రభుత్వ రాయితీలు అందుతాయని, ఈ ఏడాదికి సెప్టెంబర్ 10 చివరి తేది అని, అంతలోపు క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని, క్రాప్ బుకింగ్ వచ్చిన అధికారుల దగ్గర రైతులు రషీదులు పొందాలని ఏఓ తెలిపారు. అగళి ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు రౌండ్ క్లాక్‌గా మారిందని, అంటూ 24 గంటలూ పని చేస్తుందని డాక్టర్ శివానంద తెలిపారు. శుక్రవారం గర్భిణీలకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. 104 సేవలు ప్రతిరోజు ఒక సచివాలయ పరిధిలో సేవలు అందిస్తామన్నారు. రాంపురం గొల్లహట్టికి రోడ్డు కావాలని సర్పంచుముద్దరాజు సభలో అడిగారు. డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు మాట్లాడుతూ.. అగళి మండలానికి కొత్తగా 1500 రేషన్‌కార్డులను అందించినట్లు సభలో వివరించారు. వర్షాభావం వల్ల ఉపాధి కూలీలకు ఎప్పుడు అడిగితే అప్పుడు పనులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ఏపిఓ శివన్న తెలుపగా అందుకు ఎంపిపి రేణుకా కామరాజు మాట్లాడుతూ.. కోడిపల్లి పంచాయితీలో పనులే ఇవ్వడం లేదని, మీరు సభలో ఇలా చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అగళి మండలానికి 236 నూతనంగా ఇళ్లు మంజూరు అయినట్లు హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్ తెలిపారు. 23 పాఠశాలల్లో నాడు-నేడు పనులను ఒక్క ఇంజినీరింగ్ అసిస్టెంట్ నెట్టుకొస్తున్నారంటే సిబ్బంది కొరత ఏ విధంగా ఉందో తెలుస్తోందని సభ్యులు అన్నారు. అమ్మఒడికి తల్లుల ఖాతాల్లోకి 13వేలు జమా చేయాల్సి ఉండగా కేవలం 9 వేలు జమా చేశారని సభ్యులు ప్రశ్నించగా పరిశీలించి మిగతా డబ్బులు వారి ఖాతాల్లో చేరే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంఇఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. ఇంటింటికీ కొళాయి పేరున అగళి పంచాయితీలో 13 లక్షలు, పి బ్యాడిగెర పంచాయితీలో 7.5 లక్షలు, మధూడిలో 11 లక్షలు, నర్సాంబూదిలో 5.50 లక్షలు నిధులు ఉన్నాయని, అవి టెండర్ ద్వారా పని చేయాలని ఏఈ విజయ్ సభలో తెలిపారు. గడ్డి కత్తిరించడానికి మిషన్లను 10 సచివాలయాలకు సబ్సిడిలతో అందజేస్తామని వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్ తెలిపారు. మండలానికి పిఎంఆర్ రకం గడ్డిని 25 టన్నులు బుక్ చేసినట్లు వారు సభలో తెలిపారు. మహిళలకు తక్కువ వడ్డీతో ఆటోలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎపిఎం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఉమేష్, ఎంపిడిఓ నరేంద్రకుమార్, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, సదానంద ఆరాధ్య, ఎంపిటిసిలు, సర్పంచులు శివకుమార్, ముద్దరాజు, రామకృష్ణప్ప, పంచాయితీ కార్యదర్శిలు ఫణిరాజు, అశోక్, వేణు, రంగనాథ్, అన్ని శాఖల అధికారులు ఉన్నారు.

విగ్రహాల ఏర్పాటు అడ్డు కోవడం హేయమైన చర్య

సోమందేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

సిపిఐ నాయకులు పడగొట్టిన దిమ్మెను చూపుతున్న ఈడిగ కుల బాంధవులు

మండల కేంద్రమైన సోమందేపల్లిలో ఎనీ టార్ సర్కిల్ పరిసర ప్రాంతంలో ఈడిగ కులస్తుల ఆరాధ్య దైవం విగ్రహ ఏర్పాటును సీపీఐ నాయకులు అడ్డు కోవడం హేయమైన చర్య అని ఈడిగ కుల బాంధవులు పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా మండల కేంద్రంలో నాలుగు వరుసల రహదారిని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మధ్యలో దాదాపు 8 గజాల విస్తీర్ణంలో డివైడర్లను ఏర్పాటు చేశారు. పలు కుల సంఘాల నాయకులు తమ ఆరాధ్య దైవాల విగ్రహాల ఏర్పాటుకు పంచాయితీ అనుమతి, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అనుమతులతో విగ్రహాల ఏర్పాటుకు నడుం బిగించడం జరిగింది. అందులో భాగగానే ఈడిగ కుల ఆరాధ్య దైవం, కౌడిన్య మహర్షి విగ్రహ ఏర్పాటుకు ఆ కులస్తులు నడుం బిగించారు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో సీపీఐ నాయకులు బాలస్వామి, ఆ నిర్మాణాన్ని అడ్డుకోవడం, పడగొట్టడం జరిగింది. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఈడిగ కులస్తులు ఫిర్యాదు చేశారు. ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలో దాదాపు వివిధ కులాలకు చెందిన 10 మంది విగ్రహాల ఏర్పాటు జరుగుతున్న సమయంలో ఒక్క ఈడిగ కులస్తుల విగ్రహ ఏర్పాటును సీపీఐ నాయకులు అడ్డుకోవడం హేయమన్నారు. అంతేకాకుండా నిర్మాణాలను పడగొట్టడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఈడిగ కుల సంఘం సభ్యులు నరేంద్ర, ఈడిగ నగేష్, గజ్జలప్ప తదితరులు మాట్లాడుతూ.. తమను సిపిఐ నాయకులు బ్లాక్ మెయిల్ చేశారని, డబ్బు డిమాండ్ చేశారని ఆరోపించారు. అందులో భాగంగా తమ విగ్రహ ఏర్పాట్లను అడ్డుకోవడం జరిగిందన్నారు. ఏది ఏమైనా తమ నిర్మాణాలను నిలుపుదల చేయమన్నారు. గతంలో నిర్మించిన నిర్మాణాలు నిలుపుదల చేయిస్తే తాము కూడా నిలుపుదల చేస్తామన్నారు. అంతేకాని సీపీఐ నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో ఈడిగ కుల సంఘ సభ్యులు నరసింహా, నారాయణస్వామి, ఆంజినేయులు, బాబు, నగేష్, సురేష్, శ్రీరామప్ప, కిష్టప్ప, రవిలతోపాటు మరికొందరు ఉన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

- పెనుకొండలో మహాశక్తి ప్రచారం

మహిళా శక్తిప్రచారం నిర్వహిస్తున్న తెలుగు మహిళలు

పెనుకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగు మహిళలు అన్నారు. మంగళవారం నగర పంచాయితీ పరిధిలోని మారుతినగర్ బిటిఆర్ కాలనీ మహాశక్తి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగామినీ మేనిఫెస్టలోని భవిష్యత్తుకు గ్యారెంటీపై ఇంటింటికీ వెళ్లి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశంపార్టీ అధ్యక్షురాలు బికె.పార్థసారధి సతీమణి కమలమ్మ,జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ, మునిమడుగు వెంకటరాముడు, కేశవయ్య, హుజూరుల్లాఖాన్, సుబ్బరాయుడు, రఘువీరచౌదరి, జావిద్‌బాషా, లక్ష్మినారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదిరతులు పాల్గొన్నారు.

ఆర్ఐను శ్రీశైలం రెడ్డిని సన్మానించిన ఎస్‌పి

హోంగార్డ్ ఆర్ఐ శ్రీశైలం రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నందు హోంగార్డ్ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీశైలం రెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా కడపజిల్లాకు బదిలీ కావడంతో మంగళవారం జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తన ఛాంబర్‌లో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎఆర్‌డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, దిశ డిఎస్‌పి కెవిఆర్.వరప్రసాద్, ఆర్ఐలు టైటాస్, నారాయణ, డిసిఆర్‌బి సిఐ సుబ్బారావు, దిశ సిఐ యతేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

-సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని రక్షించండి...దేశాన్ని కాపాడండి... అనే నినాదంతో సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సాయి అరామం అతిథిగృహంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలకు ఖర్చు చేసిన చేతులు దులుపుకుంటున్నాడని ప్రభుత్వానికి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. సంక్షేమం పేరుతో ఇచ్చేది గోరంత, దోచుకునేది కొండంతగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు 10 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరించకూడదని, పోలవరం పూర్తి చేయాలని, ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేర్చకుండా కేంద్ర, రాష్ట్రం పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. దేశసంపదను కార్పోరేట్లకు మోడి ధారదత్తం చేస్తున్నారన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరిచేందుకే ఈ బస్సు యాత్ర చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, వ్యా.కా.స జిల్లా కార్యదర్శి గంగాధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి గౌస్, ఎఐవైఎఫ్‌జిల్లా కార్యదర్శి కుళ్ళాయప్ప, నాయకులు అరుణ్‌రెడ్డి, వెంకటనారాయణ, మహిళా జిల్లా కార్యదర్శి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించండి

కొత్తచెరువు, ఆగస్టు 22, ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

శ్రీసత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు ఐదు నెలల వేతనాలు రాకపోవడంతో దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నామని, వెంటనే జీతాలు చెల్లించాలని కార్మికులు మంగళవారం వి.వి.సిద్ధారెడ్డికి వినతిపత్రం అందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాదాపు 1000 గ్రామాలకు 10 లక్షల జనాభాకు మంచినీటి పథకం ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, 572 మంది కార్మికులు పని చేస్తుండగా, వారికి దాదాపు 5 నెలల వేతనాలు బకాయి ఉన్నట్లు తెలియజేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి మంచినీటి పథకంకు మరమ్మత్తులకు బడ్జెట్ కేటాయించి,కార్మికుల సమస్యలు తీర్చాలని, లేకుండా ఈ నెల 25 నుండి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

చంద్రబాబుతోనే మహిళా సాధికారత సాధ్యం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

కొత్తచెరువు,ఆగస్టు 22, ప్రభాతవార్త

తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడుతోనే మహిళా సాధికారత సాధ్యమౌతుందని కొత్తచెరువు మండల తెదేపా నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని తిప్పాబట్లపల్లిగ్రామంలో పెద్ద ఎత్తున భవిష్యత్తు గ్యారెంటీ, మహాశక్తి పథకాలపై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని వర్గాలకు మేలు జరగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి తెదేపాను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శీన, బండ్లపల్లి రాజు, గాజుల చంద్ర, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, డ్రైవర్ కేశప్ప, సప్లయర్స్ నాయుడు, సైకిల్‌షాపు బాబు, మాజీ సర్పంచ్ కిష్టప్ప, మహిళా నేతలు మాధవి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

రంగనాయకులు మృతి తీరని లోటు

-వైకాపా సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

బుక్కపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

రంగనాయకులు మృతదేహానికి నివాళులర్పిస్తున్న సోమశేఖర్ రెడ్డి

మండల పరిధిలోని కొత్తకోట గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ ఎరికల లక్ష్మిదేవి భర్త రంగనాయకులు మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్‌సిపి సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ప్రమాదవ శాత్తు ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలసి గ్రామానికి చెరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన రంగనాయకులు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడంతో పాటు రూ.10 వేల ఆర్థిక సాయం అందించి, ఇంటర్ చదువుతున్న ఆయన కుమార్తె తదుపరి చదువులకు బాధ్యత తీసుకున్నారు. రంగనాయకులు మృతదేహానికి నివాళులర్పించిన వారిలో కొత్తకోట సర్పంచ్ నాగమణి, భర్త కేశప్ప, డీలర్ వాల్మీకి రఘు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా తయారి

అఖిలపక్ష నాయకులతో సమావేశమైన తహశీల్దార్

బత్తలపల్లి, ఆగష్టు 22 ప్రభాతవార్త

మండలంలో ఓటర్ల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా తయారు చేస్తున్నామని తహశీల్దార్ యుగేశ్వరీదేవి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా తయారీపై అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓలకు అఖిలపక్ష నాయకులు ఓటర్ల జాబితా తయారీపై సహయసహకారాలు అందించాలన్నారు. నెల రోజులుగా బిఎల్ఓలు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. దీంతో వంద శాతం పూర్తయ్యిందన్నారు. వీటిని ఆన్‌లైన్‌లో 60శాతం అప్‌లోడ్ చేశామన్నారు. మార్పులు, చేర్పులు అంశాలపై అఖిలపక్ష నాయకులతో చర్చించి సరిచేస్తామన్నారు. అక్టోబర్, నవంబర్ నెలలో చేపట్టబోయే స్పెషల్ క్యాంపులో కొత్త ఓటర్ల నమోదు చేయాల్సి వుంటుందన్నారు. కొత్త ఓటర్ల నమోదుతో 2024లో ఫైనల్ ఓటర్ల జాబితా విడుదల చేస్తారన్నారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబతాలో పేర్లు తొలగించేటప్పుడు ఎందుకు తొలగిస్తున్నారో వివరించాలన్నారు. లేని పక్షంలో వారు కోర్టుకు పోయే అవకాశం వుందన్నారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు తొలగించవద్దన్నారు. అఖిలపక్ష నాయకులు అడిగిన పలు సందేహాలకు తహశీల్దార్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, బిజేపి మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, సిపిఐ నాయకులు కమతం కాటమయ్య, బండల వెంకటేషు, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్, యూటిఎఫ్ నాయకుల ముందస్తు అరెస్టు

ముందస్తుగా అరెస్టు చేసిన ఏపిటిఎఫ్, యూటిఎఫ్ నాయకులు

రామగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులను ఎస్ఐ జనార్ధన్‌నాయుడు ముందస్తుగా మంగళవారం అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. ప్యాప్టో ఆధ్వర్యంలోకమిషనర్ ఆఫ్ స్కూల్స్ విద్యా కార్యాలయం ఇబ్రహీం పట్నంలో జరిగే నిరసన కార్యక్రమానికి అనుమతి లేనందున మీరు వెళ్లరాదని పోలీసులు నోటీసులు అందించి అరెస్టు చేశారు. గుంపులుగా ఏర్పడి నిరసన చేసేందుకు అనుమతులు లేనందున ఎన్టీఆర్‌జిల్లాలో ప్రజాశాంతికి అసౌకర్యానికి దారి తీస్తుందని, మీరు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలని ముందస్తుగా అరెస్టు చేశారు.

మేనరిక వివాహాలు చేసుకోవద్దు..

సమావేశంలో మాట్లాడుతున్న దివ్యాంగ సంఘం సభ్యులు

రామగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మేనరిక వివాహాలు చేసుకోవడం వల్ల ఎక్కువగా దివ్యాంగులుగా జన్మించే అవకాశం ఉందని ప్రతిభా సొసైటీ సీఈఓ నరసింహ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దుబ్బార్లపల్లి గ్రామలో దివ్యాంగులకు ప్రతిభా వంతుల సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సదస్సులో వికలాంగులు మాట్లాడుతూ.. స్త్రీలను చిన్నచూపు చూడటం మంచిదికాదన్నారు. దీనిపై ప్రత్యేకంగా నాటికను ప్రదర్శించారు. దివ్యాంగులను అందరు గౌరవిచాలని, వారికి ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన అందరం కలిసి పరిష్కరించాలన్నారు.

విద్యుత్ కోతలపై రైతు సంఘం నాయకులు ధర్నా

ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు బెల్లం మహాదేవ్‌ను లాక్కెళ్తున్న పోలీసులు

కనగానపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

విద్యుత్ కోతలను నిరసిస్తూ మండల కేంద్రంఓలని నాలుగు రోడ్లు కూడలిలో మంగళవారం రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బెల్లం మహాదేవ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బెల్లం మహాదేవ్ మాట్లాడుతూ.. మండలంలో విద్యుత్ కోతలతో పంటలు ఎడిపోతున్నాయని అలాగే ఓల్టేజ్ సమస్యలతో మోటార్లు కాలిపోతున్నాయని వెంటనే అధికారులు చర్యలు తీసుకుని కరెంటు కోతలు లేకుండా లో ఓల్టేజీ సమస్య లేకుండా కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. నాలుగు రోడ్లు కూడలిలో ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు బెల్లం మ హాదేవ్‌ను, రైతు సంఘం నాయకులను ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడడంతో పోలీసులు అక్కిడికి చేరుకుని రైతు సంఘం నాయకులను లాక్కెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాలరాజు, ఎంపిటిసి బిల్లే భాస్కర్, రైతు సంఘం నాయకులు నాగరాజు, గోవిందు, ఈశ్వరయ్య రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయి

సంగ్రామ సైకిల్ యాత్ర జయప్రదం చేయండి - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారంకై ఆగస్టు 23 నుంచి 28 వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 23వ తేది తాడిపత్రిలో ప్రారంభమై గుత్తి, గుంతకల్లు, వజ్రకరూరు, ఉరవకొండ, కణేకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం ఆత్మకూరు మీదుగా అనంతపురం పట్టణంలో 30వ తేది ముగింపు సభ ఉంటుందన్నారు. ఈ యాత్ర ఉద్దేశ్యంలో జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కారంలో భాగంగా ప్రధానంగా బిసి, ఎస్సీ, ఎసీ వెనుకబడినటువంటి విద్యార్థులు చదువుతున్న సంక్షేమ హాస్టల్స్‌లో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. ప్రధానంగా ఇప్పటి వరకు తాగడానికి మంచి నీరు నాణ్యమైన భోజనం టాయిలెట్ సదుపాయం లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ యాత్రలో విద్యార్థులు యువత, ఉపాధ్యాయులు, మేధావులు అందరూ పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరుకోవడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్యప్రకాష్, వెంకటేష్, శివ, వర్ధన్, రాజేష్, చిరంజీవి తది తరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎపి, తెలంగాణ నుంచి ఎంపికైన ఎన్‌సిసి డైరెక్టరేట్, తలసైనిక్ క్యాంపు గ్రూపు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్‌సిసి డైరెక్టరేట్, తలసైనిక్ కా ్యంపు గ్రూప్ కాంపిటీషన్స్‌ను తిరుపతిలో నిర్వహించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వివిధ ఎన్‌సిసి గ్రూపుల నుంచి క్యాడెట్స్ ఐదు రకాలై నటువంటి పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో పైరింగ్, మ్యాప్ రీడింగ్ అట్ స్టికల్స్, టెంట్ పిచింగ్, బెస్ట్ క్యాడెట్ రంగాలలో పోటీలు నిర్వహిం చారు. ఇందులో భాగంగాప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి ఎన్‌సిసి బాలుర విభాగం నుంచి 5 మంది క ఆడ్డెట్స్ తమ ప్రతిభను చూపి వివిధ విభాగాలలో మెడల్స్ సంపాదించుకుని భవిష్యత్తులో జరగబోయే క్యాంపునకు ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలకు విచ్చేసినటువంటి క్యాడెట్స్ సందీప్, నవీన్ కుమార్, భరత్, సాయినాథ్, ప్రేమ్ కుమార్‌రెడ్డి వీర దరినీ కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ జి.రంగనాథ్ అభినందించారు. కళాశాలలోని బాలుర ఎన్‌సిసి విభాగం నుంచి గత ఐదు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా రిపబ్లిక్ డే పెరడుకు హాజరవుతున్నారు. రిపబ్లిక్‌డే క్యాంపుకు సమానమై నటువంటి ఢిల్లీ లో జరగబోవు తల సైనిక్ క్యాం పు కూడా వీరందరూ తప్పకుం డా ఎన్నుకో బడతారని కళా శాల ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎపి, తెలంగాణ నుంచి ఎంపికైన ఎన్‌సిసి డైరెక్టరేట్, తలసైనిక్ క్యాంపు గ్రూపు

ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్ల గడువు పొదిగింపు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మహిళా అభ్యాసన సహాయ కేంద్రం (నగరపాలక సంస్థ కార్యాలయం ప్రక్కన) బిఎ, బికాం, బిఎస్సీ ప్రథమ సంవత్సరం ప్రవేశం కొరకు సెప్టెంబర్ 5, 2023 వరకు పొడిగించడమైనదని, మహిళా అభ్యాసన సహాయ కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.లక్ష్మి రంగయ్య ఒక ముఖ్య ప్రకటన ద్వారా తెలియజేయడమైంది. ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటిఐ, నర్సింగ్, డిప్లమా, పాలిటెక్నిక్, 10+2 పాసైన వారదరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియ జేశారు. డిఎడ్ నర్సింగ్ కోర్సు చేసుకుంటున్న వారికి అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ఓవరం లాంటిదని పేర్కొన్నారు. అదే విధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించని విద్యార్థులు సెప్టెంబర్ 5వ తేదిలోగా చెల్లించ వలెనని తెలిపారు. ఇతర వివరములకు 08554-245908, 9490 121294లో సంప్రదించగలరు.

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ బాధ్యత

రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,
ఆగస్టు 22 ప్రభాతవార్త:

గ్రామ ప్రజల ఆరోగ్య రక్షనే తమ ముఖ్య బాధ్యతాని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మం డలంలోని రుద్రంపేట పంచా యితీ లో దోమల నివారణ కోసం పాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ మాట్లాడుతూ రుద్రంపేట పంచాయితీలో నివా సించే ప్రజలు డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య రక్షనే మా బాధ్యత అనే సంకల్పంతో గ్రామ ప్రజలకు దోమలు కుట్టకుండా దొమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వ హించడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికా రుల సూచనలు,సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పాగింగ్ చేయి స్తున్న సర్పంచ్ సుగాలి పద్మా వతి ఆదినారాయణ నాయక్.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక విధానం మార్చాలి - రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్ర జిల్లా ఉత్తమ ఉపాధ్యా అవార్డు ఎంపిక విధానంలో మార్పులు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ అన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఉపాధ్యాయులే స్వయంగా దరఖాస్తు చేసుకునే విధానం కాకుండా ప్రభుత్వం సీనియర్ విద్యాశాఖ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వృత్తిపట్ల అంకిత భావంతో పని చేస్తున్న ఉపాధ్యాయుల పేర్లను ప్రతిపాదించాలని అన్నారు.

ధర్నాకు వెళ్లకూడదని ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శికి నోటీస్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఈ నెల 23న రాష్ట్ర ప్యాప్టో విజయవాడ ధర్నా చౌక్‌లో తలపెట్టిన 12 గంటల ధర్నా కార్యక్రమానికి బయల్దేరుతున్న ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులుని నిలువరిస్తూ మం గళవారం అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు నోటీసులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బద్దంగా తలపెట్టిన ధర్నాను అరెస్టుల ద్వారా నోటీసుల ద్వారా ఆపలేరని, భవిష త్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఇప్పటికైనా ఉపాధ్యా య విద్యా రంగ సమస్యల తీవ్రతను అర్థం చేసుకుని పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని డిమాండ్ చేశారు.

నోటీలను అందజేస్తున్న పోలీసులు

ఆధార్ అబ్‌డేట్ చేసుకోండి

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త

గత 10 సంవత్సరాలుగా ఆధార్ అబ్‌డేట్ చేసుకోని వారు అప్‌డేట్ చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి నగర ప్రజలకు తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఆయా సచివాలయాల్లో ఉచితంగా డక్యుమెట్లు సైతం పొందవచ్చన్నారు. ఈ అప్‌డేట్ ప్రక్రియ ఆగస్టు 2023లో 22, 23, 24, 25 తేదీల్లో జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

పుట్లూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

సినీనటుడు, పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అభిమానులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చింత కుంట గ్రామంలో చిరు అభిమాని వీర నాగేంద్ర ఆధ్వర్యంలో కేట్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషితో కష్టపడి ఇంతటి స్థాయికి చేరుకున్నారన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేసి ఎంతో మందికి రక్తం అందించి ప్రాణాలు కాపాడిన ఘనత చిరంజీవికే సాధ్యమన్నారు. అంతే కాకుండా కరోనా సమయంలో కూడా ఆక్సిజన్ సిలిండర్లు సరఫరా చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ వయసులో కూడా డ్యాన్సులతో అదరగొడుతూ అభిమానులను ఫిదా చేస్తున్నారని కొని యాడారు. అదే విధంగా ఒక్కొక్క ఇంటికి మొక్క అందచేసి వాటిని నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ఆనంద్, శీను, కార్తీక్, బైరేష్, రామ మోహన్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పంచాయితీలో దోమలు వ్యాప్తి పెరగకుండా నివారణ చర్యలు

సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,
ఆగస్టు 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్ర ంపేట గ్రామ పంచాయితీలో దోమల వ్యాప్తి పెరగకుండా డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వాటీ పైన స్ప్రే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ సుగాలి ఎద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలో దోమల నివారణ కోసం డ్రైనేజీ కాలువల శుభ్రంను ఎప్పటికీ అప్పుడు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు మంగళవారం పంచాయితీలో దోమల వ్యాప్తి కలగ కుండా డ్రైనేజీ కాలువను శుభ్రం చేయించి వాటీ పైన స్ప్రే నిర్వహించి గ్రామ ప్రజలు ఎవరు ఆనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాలువులపై స్ప్రే చేయిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.

సిపిఐ ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల

గోడపత్రికను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం ఆగష్టు 22 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాధంతో సిపిఐ మండల కార్యదర్శి మర్రిస్వామి ఆధ్వర్యంలో మంగళవారం బస్సుయాత్ర గోడపత్రిను మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు చేస్తున్న అరాచక పాలన,బడుగు,బలహీన వర్గాల ప్రజలపై పడుతున్న అదిక భారం, సామా న్యప్రజలకు బతుకులు భారం,వాటితోపాటు మణిపూర్‌లో మహిళలపై జరు గుచున్న దాడులు అరికట్టడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనది. వాటి నుండి రాష్ట్రాన్ని రక్షించండి.దేశాన్ని కాపాడండి అనే నినాధంతో సెప్టెంబర్ 4 అనంతపురం సప్తగిరి పర్కిల్ నందు జరుగుబహిరంగ సమావేశాన్ని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, మండల కార్యదర్శి మర్రిస్వామి,వ్యవసాయ కార్మికసంఘం నియోజ కవర్గం కార్యదర్శి శ్రీనివాసులు,మండల కార్యవర్గ సభ్యలు వెంకట్, తిరుపతయ్య, మునీర్,శ్రీనివాస్‌రావు,సుభాన్,నాగేంద్ర,మధు,పెద్దతిరుపతయ్య,మహిళా సమైఖ్య నాయకులు అజ్మీబి తదితిరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీకి అందరూ సహకరించాలి - ఎంపిడిఓ నిర్మలాకుమారి

మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

హాజరైన సామాజిక తనిఖీ సిబ్బంది, అధికారులు

శింగనమల, ఆగస్టు 22 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు అన్ని గ్రామాలలో గ్రామ సభలు, నిర్వహిస్తామని ఎంపిడిఓ నిర్మలా కుమారి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లోకి వచ్చి వివరాలు అడిగినప్పుడు తప్పనిసరిగా అందరూ సహకరించాలని ఆమె పేర్కొన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో సామా జిక తనిఖీ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏపిఓ శ్రీనివాసులు, ఈఓఆర్డి మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శ్రీనివాసులు, ఎస్ఆర్‌సి లోకేష్, సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఉపాధిహామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా పాలకులకు, అధికారులకు పట్టదా..?

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

రాప్తాడు, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అనంతపురంజిల్లాలో సాగు చేసిన వేరుశనగ, కంది, ఆముదంపంటలు తీవ్ర వర్షాభావంతో ఎండిపోతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆవేదన చెందారు. రాప్తాడు మండల కేంద్రానికి చెందిన శీల్ల తిమ్మప్ప సాగు చేసిన వేరుశనగ పొలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పాడ్డాయని, ఇప్పటికే దాదాపు 60 రోజుల నుంచి వర్షాలు కురవకపోవడం వల్ల అనంతపురం జిల్లాలో దాదాపు తొమ్మిది లక్షల ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ, కంది, ఆముదం పంటలుఎండిపోతున్నా, మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించు కోలేదన్నారు. వేరుశనగపంట వేసిన 60 రోజులు, కంది పంట వేసి 40 రోజులు అయిందని, నేటికీ వర్షాలు రాకపోవడం వల్ల పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. ఎకరాకు 30 వేల చొప్పున పెట్టుబడి పెట్టిన రైతు ప్రస్తుతం వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీ ంద్ర, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చలపతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిచిరుతల మల్లికార్జున ఇతరులు

సేవా దృక్పదంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న చిరంజీవి

- ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మనిషిగా ఎంత స్థాయికి ఎదిగామన్నది కాదని ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ వారి అభ్యున్నతికి పాటుపడ్డప్పుడే మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందంటూ సినీరంగంలో ఎన్టీఆర్, ఎఎన్ఆర్ తరువాత అంతటి కీర్తిని సంపాదించుకున్న మెగాస్టార్ చిరంజీవి సేవా దృక్పదంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్ కుమార్ కొనియాడారు. మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదినోత్సవ వేడు లను జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు మునగల అనీల్‌కుమార్ ఆద్వ ర్యంలో మంగళవారం జనసైనికులు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత సంపాదించాం.. ఎన్నాళ్ళు జీవిం చాం .. అన్నది మ్యాం కాదని ఎలా బతికామన్నదే ప్రస్తుత సమాజంలో ప్రధానమని మన కోసం చేసేది మనతోనే పోతుందని ప్రజల కోసం చేసేది శాశ్వితంగా నిలిచిపోతుందని అందుకు నిలువెత్తు నిదర్శనం చిరంజీవి అన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఆశించకుండా సమాజానికి మనమేమి చేశామంటూ ప్రజల్లో మార్పును తీసుకురావాలన్నదే చిరంజీవి అభిమతమని ఈక్రమంలో ప్రతి మనిషిలోని నైపుణ్యాన్ని వెలికితీసి వారిని సే వా మార్గం వైపు నడిపించే విద ంగా యువతలో చైతన్యం తీసు కొస్తూ సమాజానికి కొంతవరకై నా ఉపయోగపడేలా చేయాల న్న ఉద్దేశ్యంతో బ్లడ్ బ్యాం కుల ను నెలకొల్పి అనేక మందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలిచా రని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రణాలను పరిరక్షిం చేందుకు ఆక్సిజన్లను అందించించిన ఆయన రాజకీయాల్లో తనదైన శైలిలో ముం దుకెళ్తూ కేంద్ర మంత్రిగా దేశానికి అనేక సేవలందించటం గర వ్కారణం అని తెలియజేశారు. ప్రజలు, అభిమానుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక సేవా కార్యక్రమాల చేపడుతూ వారి మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని పొందు తున్న మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో జీవిస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మన స్ఫూర్తిగా దేవున్ని వేడుకుంటున్నట్టు అనీల్‌కుమార్ వెల్లడించారు. ఈకా ర్యక్రమంలో చిరంజీవి అభిమానులు రామాంజనేయులు, సూర్యనారా యణ, ఫయాజ్, కళ్యాణ్, రాఘవేంద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

.మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకల్లో జనసైనికులు.

ఓబులేసుకోనలో స్వాతి నక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసు కోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి జన్మనక్ష త్రం స్వాతి నక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశ్వక్సేనారా ధన, వాసుదేవపుణ్యా హ వాచనము, నవకలశస్థాపన, తిరుమం జనసే వ, ప్రాకా రోత్సవం, స్వామివారికి ప్రత్యేక అలం కరణ, తదితర పూజా కార్య క్ర మాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనర సింహస్వామి ఉత్సవ విగ్రహా లను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామిని అలంకరించిన దృశ్యం

శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజలు

యల్లనూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీఆం జనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

రెండవ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు రెండు రోజులు నిరశన కార్యక్ర మాల్లో భాగంగా రెండవ రోజు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల ఆఫీస్‌లలో, స్కూల్స్, కెజిబివిలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ ఉద్యో గుల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తక్షణమే ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని, జులై నెల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలనే డిమాండ్స్ కోసం మంగళవారం మధ్యాహ్నం భోజన సమయంలో పని ప్రదేశంలో కంబదూరు, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, గుత్తి, బొమ్మనహాళ్, ఉరవకొండ, గుంతకల్, కణేకల్, పుట్లూరు, రాప్తాడు, బత్తపల్లి, కనగానపల్లి అమరాపురం లేపాక్షి, హిందూపురం, కదిరి, గోరంట్ల తలుపుల, అగళి తదతర కెజిబివి ప్రిన్సి పాల్స్, సిఆర్‌టిలు పిజిటిలు, టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు,ఎంఆర్‌సి సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పెద్ద ఎత్తు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరి - ఎఒ

యల్లనూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండలంలోని రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు సంబంధించి ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటను తప్పనిసరిగా వేసిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ చేయించుకోవడం వల్ల ఏదైనా పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే బీమా వర్తిస్తుందని ఆయన తెలియచేశారు.

ఎఒ రామకృష్ణుడు

ఘనంగా పెళ్లిరోజు వేడుకలు

అనంతపురం రూరల్, ఆగస్టు22ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి పెళ్లిరోజు వేడుకలను తమ హోండా షో రూంలో సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము నూతనంగా ఏర్పాటు చేసిన హోండా షో రూం సిబ్బందితో కలసి మా పెళ్లిరోజు వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.హోండా షో రూం సిబ్బంది ఈ దంపతులు నిండునూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.

కేక్ కట్ చేస్తున్న బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి దంపతులు.

ఓట్ల తొలగింపు ప్రక్రియ ఎమ్మెల్సీ ఎన్నికలతోనే మొదలు

- ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఓటరు జాబితా నుంచి అక్రమంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నుంచే మొదలైందని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసిన ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల అన్యాయంగా ఓటర్లను తొలగిస్తున్నారని ఎన్నికల కమిషనర్ పలు అధికారులపై చర్యలు తీసుకుంటుండటం హర్షనీయమే అని అయితే మార్చిలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోకూడా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఇలాంటి అక్రమాలు కోకోల్లలుగా జరిగాయని ఆరోపిం చారు. అక్రమాలకు పాల్పడి నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించిన అధికా రులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బిరబిరా పరుగులిడుతున్న కృష్ణమ్మ..!

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలకు తావిస్తోంది. కాలు వలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండటంతో కాలువ చుట్టుప్రక్కల భూములు కల్గిన వివిద గ్రామాల రైతులు ఆ నీటిని వాడుకొని పంటలు పెట్టుకోవడానికిగాను లక్షలా ది రూపాయలు వ్యయం చేసుకొని కాలువవద్ద మోటార్లు బిగించుకొని కిలోమీటర్ల చొప్పున పైప్‌లైన్లు వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కాలువకు 2013 నుండి నీరు వస్తున్నా ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూటరీ పిల్ల కాలువల వ

04ATP22_04ATP22.qxd 22-08-2023 PM 11:38 Page 1

సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

బుక్కరాయసముద్రం, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళ వారం అనంతపురం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో బుక్క రాయసముద్రం మండలంలోని జంతలూరు గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ యూ నివర్సిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాల న్నారు. అనంతపురం - తాడిపత్రి హైవే నుండి యూనివర్సిటీకి రెండు వరు సల రహదారి నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. యూనివర్సిటీ నుండి వెళ్లే ఇరిగే షన్ పరిధిలోని హెచ్ఎల్‌సి కాలువలు భవన నిర్మాణాలకు అడ్డు రాకు ండా పొలాలకు సక్రమంగా నీరు వెళ్లేలా యూనివర్సిటీ పక్క నుండి కాలు వలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

యూనివర్సిటీకి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేం దుకు ప్రత్యేకంగా ఒక సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు పంపించాల న్నారు. యూనివర్సిటీలో చదవ నున్న 15 వేల మంది విద్యార్థులకు మంచి నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మిడ్‌పె న్నార్ నుండి ప్రత్యేకంగా ఒక పైపులైన్ లేదా కెనాల్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, యూనివ

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

ర్సిటీలో ఒక సమ్మర్‌స్టోరేజి ట్యాం కు నిర్మిం చాలని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. యూని వర్సిటీ ప్రహరీగోడ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. భవనాల నిర్మా ణం కూడా సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ సమీక్ష సమా వేశంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హనుమాన్ కెనడి, సిపి డబ్ల్యుడి ఈఈ శ్రీనివాస్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌డ బ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, ఎపిఎస్‌పిఆర్‌ఐసి ఇఇ ప్రభా కర్‌రెడ్డి, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూప రింటెండెంట్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

మైలారంపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

- హాజరైన ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- ఘనంగా స్వాగతం పలికిన అభిమానులు, వైసీపీ శ్రేణులు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని మైలాంపల్లి గ్రామంలో మం గళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వ రరెడ్డి పాల్గొన్నారు. వారు గ్రామానికి చేరుకోగానే అభిమానులు, పార్టీ శ్రేణు లు ఘన స్వాగతం పలికారు. వారు అధికారులు, స్థానిక ప్రజాప్ర తినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ తద్వారా వ్యక్తిగతంగా జరిగిన లబ్దిని వివరించే బ్రోచర్లను లబ్దిదారులకు అందజేశారు. సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి అవసరమైన చర్చలు తీసుకుంటామని భరో సా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.డి. అమృత్ రాజ్, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, పెన్నహో బిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు తొలగించాలంటే టీడీపీ ఉలికి పడుతోంది :

నియోజకవర్గంలో దొంగ ఓట్లు తొలగించాలని తాము అడుగుతుంటే ఎమ్మె ల్యే పయ్యావుల కేశవ్, టీడీపీ పార్టీ నాయకులు ఉలికి పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన మీడియాతో మా ట్లాడు తూ ఉరవకొండలో దొంగ ఓట్ల తొలగింపు వ్యవహారం గూర్చి టీడీపీ తీరు దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ఉంద న్నారు. అధికారులు ఓట్ల తొలగిం పులో చిన్న తప్పిదం చేయడంవల్ల సస్పెన షన్‌కు గురైతే దాన్ని తానేదో గొప్ప విజయం సాధించినట్లు టీడీపీ సోషల్ మీడి యా గ్రూపుల్లో నానా రచ్చ చేస్తున్నారన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు తమకు అను కూలమైన ఓట్లన్నీ రెండు ప్రాంతాల్లో నమోదు చేసుకొని టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో అక్రమాలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. దొంగ ఓట్లపై తాము పిర్యాదు చేయగా విచారణ సవ్యంగా జరుగకుండా టీడీపీ అడ్డుకుంటూ అధికారులను బెదిరిస్తోందని వాపోయారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దొంగ ఓట్లు తొలగించేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘానికి మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

బ్రోచర్లు పంపిణీ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజలతో సమస్యలపై ఆరా తీస్తున్న ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

హంద్రీనీవా కాలువలో పారే నీటిలో వైఎస్సారే కనిపిస్తున్నారు..!

-గడిచిన నాలుగేళ్లలో జిల్లాకు దాదాపు 150 టీఎంసీల నీరు వచ్చింది - వైఎస్సార్ కృషితోనే రాయలసీమ ప్రాంత ప్రజల కల సాకారమైంది - సీయం జగన్‌కు కాలువను 6వేల క్యూసెక్కుల సామర్థ్యానికి చేయాలన్న ఆలోచనుంది -రాగులపాడు లిఫ్టు నుండి నీటిని విడుదల అనంతరం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువలో పారే ప్రతి నీటిబొట్టులోనూ దివంగత ము ఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి కనిపిస్తున్నారని ఆయన రాయ లసీమ ప్రాంత ప్రజల కలను సాకారం చేశారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలం రాగుల పాడు గ్రామం వద్దగల హంద్రీనీవా 8వ లిఫ్టులో మంగళవారం ఉద యం ఆయన హంద్రీనీవా ఇఇ రామకృష్ణ యాదవ్, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి పూజా కార్యక్రమాల అనంతరం స్విచ్‌లువేసి 3 మో టార్లను ఆన్‌చేసి జీడిపల్లి జలాశయానికి 1,000 క్యూసెక్కుల మే ర నీటిని విడుదల చేశారు. అనంతరం కృష్ణమ్మకు చీర సార సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వై.విశ్వేశ్వరరెడ్డి మా ట్లా డుతూ రైతులు హంద్రీనీవా నీటి కోసం ఎదురుచూస్తున్నారని జిల్లాకు ఇది వరప్రసాదిని అన్నారు. గడిచిన నాలుగేళ్లను ఒకసారి పరిశీలిస్తే ముఖ్య మం త్రి వై.ఎస్.జగన్ హయాంలో ప్రకృతి కరుణించడం, దేవుని దయవల్ల జిల్లా కు హంద్రీనీవా ద్వారా దాదాపు 150 టీఎంసీల నీరు వచ్చిందన్నారు. గత 10 సంవత్స రాల క్రితం కలలో కూడా ఊహించనిది సాకారమైందంటే దా నికి కారణం వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చూ పిన ప్రత్యేక శ్రద్ధే కారణమన్నారు. మల్యాల దగ్గర నుండి చివరి వరకు కూడా కాలువను తవ్వించి లిఫ్టులను పూర్తి చేశారన్నారు. రెండో దశలో కూడా దాదా పు 60శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. సీయం జగన్ కూడా కాలు వను వెడల్పుచేసి 6,000 క్యూసెక్కుల సామర్థ్యానికి తీసుకు రావడానికి ఆలోచనలో ఉన్నారని రాబోయే కాలంలో కార్యరూపం దాల్చుతుందన్నారు. గాలేరు-నగరి కూడా హంద్రీ నీవాకు అనుసంధానం చేయడంవల్ల భవిశత్తులో పూర్తిగా అనంతపురం జిల్లా ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రాజెక్టుగా మార బోతోందన్నారు. అనంతపురం జి

ల్లాకే ప్రత్యేకంగా హంద్రీ నీవా నీటిని కేటాయించాలని, కాలువల సామ ర్థ్యా న్ని పెంచాలని జగన్ ఆలోచిస్తున్నారని కేవలం చెరువులకు నీటిని ఇచ్చి చేతు లు దులుపుకోవాలన్న ఉద్దేశమైతే ఆయనకు లేదన్నారు. సీయం ఆయ కట్టు ను అభివృద్ధి చేయాలని ఆలోచన ఉందని వర్షాలు ఆలస్య మైనందున నీటి విడుదల ఆలస్యమైందని ఆగస్టు నెలలో ఈ ప్రాంతంలో 70 నుండి 80శాతా నికిపైగా మైనస్ రెయిన్‌ఫాల్ ఉందన్నారు. దీంతో పంటలు ఎండి పోయే పరి స్థితి ఉందని మరో వారం రోజుల్లో వర్షాలు రాకపోతే ఇబ్బందులు ఏర్పడను న్నాయన్నాయన్నారు. జగన్ సీయం అయిన తరువాత కరువు మండలాలు లేవని దేవుడు కరుణిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హంద్రీ నీవా డీఈఈలు శ్రీనివాసనాయక్, శ్రీనివాసనాయక్, డీఈ ఈ క్రిష్ణ దాస్ గుప్త, ఏఈఈ దేవదాసు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ రాజ శేఖ ర్‌రెడ్డి, ఉరవకొండ, వజ్రకరూరు ఎంపీపీలు చందా చంద్రమ్మ, రమావత్ దేవి బాయి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సు శీలమ్మ, వైసీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, కమలపాడు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్విచ్ వేసి మో టార్లను ఆన్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

లిఫ్టువద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఓటర్ల సర్వేపై ఏ పిర్యాదు వచ్చినా తగిన చర్యలు తీసుకుంటాం..!

- జిల్లాకు కొత్తగా 10,023 రేషన్ కార్డులు మంజూరు - అక్టోబర్, నవంబర్ నాటికి భూసర్వే పూర్తి అయ్యే అవకాశం - మండలస్థాయిలో స్పందన పకడ్బందీగా జరిగేలా చర్యలు - ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం తనిఖీలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఓటర్ల ఇంటింటి సర్వేపై ఏ పిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించి అవసరమైన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జి ల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు. మంగళవారం మధ్యాన్నం ఆయన ఉరవ కొండ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రెవి న్యూ పరమైన కార్యకలాపాలపై తహశీల్దార్ హరిప్రసాద్, ఎన్నికల విభాగం డిప్యూ టీ తహశీల్దార్ మునీంద్ర, సర్వేయర్ రత్నాకర్‌బాబు ఇతర సిబ్బందితో ఆరా తీశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో జేసీ మాట్లా డారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2.15 లక్షల మంది ఓటర్లు ఉండగా ఇంటింటి సర్వే 88శాతం పూర్తికాగా బీఎల్‌ఓలు వాటి వివరాలను 70శాతం ఆన్‌లైన్ చేశారని మిగిలిన గ్యాప్‌ను కూడా పూర్తి చేస్తామన్నారు. జిల్లాకు కొత్తగా 10, 023 రేషన్‌కార్డులు మంజూరు అయ్యాయని వాటిని వేగంగా పంపిణీ చేయి స్తున్నామన్నారు. భూ సర్వే అక్టోబ ర్, నవంబర్ నాటికి పూర్తి అవుతు ందన్న జేసీ కేతన గార్గ్ ఉరవకొండ మండలంలో ప్రస్తుతం 3 గ్రామా ల్లో జరుగుతున్న భూ సర్వేను 13 గ్రా మాలకు పెంచుతున్నామన్నా రు. సర్వే పూర్తికాగానే రైతులకు భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తా మన్నారు. స్పందన అర్జీలు మండలా ల నుండి జిల్లా కేంద్రానికే ఎక్కువగా వస్తున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని మండల స్థాయిలో స్పందన కార్యక్రమం బలోపేతం చేయడం జరుగుతుందని జేసీ పేర్కొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఎస్సీ బాలికల సంక్షేమ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జేడీ

- ఉరవకొండ బాలికల నంబర్-I హాస్టల్ నిర్వహణపై ఆగ్రహం - వార్డెన్ హాస్టల్‌లో అందుబాటులో లేకపోవడంపై మండిపాటు - మెనూ అధ్వాన్నంగా అమలు చేస్తున్నారని తీవ్ర అసహనం

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోగల బాలికల నంబర్-1 హాస్టల్‌ను, కామన్నకట్ట ప్రాంతంలోగల కళాశాల బాలికల హాస్టల్‌ను మంగళ వారం రాత్రి సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం ఉరవకొండకు చేరుకున్న ఆయన స్థా నిక ఏఎస్ డబ్ల్యూఓ రాంమోహన్‌తో కలిసి నేరుగా అంబేద్కర్ నగర్‌లోని సం బర్-1 బాలికల హాస్టల్‌కు చేరుకొని దాదాపు రెండు గంటలపాటు అక్కడే ఉండి అన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జేడీ హాస్టల్‌ను సందర్శిం చిన సమయంలో హాస్టల్‌లో వార్డెన్ లక్ష్మి నారాయణమ్మ లేకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించిన జేడీ రికార్డుల్లో 70 మంది విద్యార్థినులు హాస్టల్‌లో మాత్రం 39 మంది విద్యా ర్థినులు ఉండట ంతో మండిపడ్డారు. విద్యార్థినులతో వార్డెన్ పనితీరుపై ఆరా తీయగా ఆమె ఎప్పుడూ అందుబాటులో ఉండరని జిల్లా కేంద్రం నుండి చుట్టపు చూపుగా వచ్చి వెళుతుంటారని తెలుసుకున్నారు. వంట గదిని పరి శీలించిన ఆయన అక్కడ విద్యార్థుల సంఖ్య కంటే తక్కువగా వండిన ఆహార పదార్థాలను చూసి మెనూను అమలు చేయరా అం టూ వంట మను షులను ప్రశ్నించారు. మెనూ ప్రకారం మంగళవారం విద్యార్థినులకు చికెన్ పెట్టాల్సి ఉండగా జేడీ హాస్ట ల్‌లో ఉండగానే హాస్టల్ సిబ్బంది అప్పటి కప్పుడు చికెన్ తెప్పించి వండించడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చొని భోంచేసిన జేడీ ఆ హారం నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశా రు. వార్డెన్ లక్ష్మి నారాయణమ్మపై జే డీ శాఖాపరమైన చర్యలు తీసుకొం టు న్నట్లు వెల్లడించారు. అనంతరం జేడీ కా మన్నకట్ట ప్రాంతంలోని కళాశాల బాలికల హాస్టల్‌ను తనిఖీచేసి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. వార్డన్ రాజేశ్వ సమక్షంలో విద్యార్థినులతో కాసేపు మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌రావు

విద్యార్థినులతో కలిసి భోంచేస్తున్న జేడీ

నగరంలో శరవేగంగా అంతర్గత రోడ్ల అభివృద్ధి

- నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త

నగరంలో శరవేగంగా అంతర్గత రోడ్లు అభివృద్ధి చేపడుతున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని వేణుగోపాల్ నగర్ ఆటో స్టాండ్ వద్ద నుంచి పాతూరు వరకు రూ.1.60 కోట్ల సీఎం ప్రత్యేక నిధులతో చేపట్టనున్న బిటీ రోడ్ పనులకు మంగళవారం నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరుశురాంలతో కలిసి భూమి పూజ చేశారు. త్వరితగతిన నా ణ్యతతో పనులు పూర్తి చేయించాలని అధికారులకు వారు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగరంలో సిమెంట్ రోడ్ల ఏర్పా టుతోపాటు డ్రైనేజీలను కూడా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మెరుగకు చర్య లు చేపట్టామన్నారు. నగరంలో 15వ ఆర్థిక నిధులను రూ.18.92 కోట్లతో పాటు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా సచవాలయంకు రూ.20 లక్షలు మెచ్చించి నగరంలోని అన్ని డివిజన్లలను అభజవృద్ధి చేస్తున్నామ న్నా రు. వీటితోపాటు రూ.25 కోట్ల స్పెషల్ గ్రాంట్ అర్బన్ ఎమ్మె ల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందన్నారు. నగరంలో నగ రంలో ప్రధాన రహదారుల అభి వృద్ధితోపాటు అన్ని డివిజన్ల పరి ధిలోని రహదారుల అభివృద్ధికి అత్యధికంగా నిధులను కేటా యించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగమణి, సుజాత, దేవి, సైఫుల్లా బేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, గంగాధర్, యోగి, చంద్రమోహన్‌రెడ్డి, ఖాజా, ఎస్ఈ నాగమోహ న్, ఈఈ సూర్యనారాయణ, ఏఈ శంకర్‌తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

దాదాపీర్ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే అనంత

- సిఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షలు ఆర్థిక సాయం పంపిణీ

అనంతపురం సిటీ, ఆగస్టు 22 ప్రభాతవార్త

బ్రతుకు తెరువు కోసమై సౌది వెళ్లి అక్కడ ఆత్మహత్య చేసుకున్న దాదాపీర్ కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అండగా నిలిచారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షలు మంజూరు చేయించి, బాధిత కుటుం బానికి మంగళవారం చెక్కును అందించారు. నగరంలోని ఆజాద్‌నగర్‌కు చెందిన జీలాన్‌బాషా తనయుడు దాదాపీర్ ఉద్గోయ నిమిత్తమై సౌది వెళ్లారు. అక్కడ ఉద్యోగం, ఇతరాత్ర కారణాల వల్ల ఒత్తిడికి గురై అక్కడే ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానికంగా వారి నివా సానికి వెళ్లి వారికుటుంబీకులను పరామర్శించడం తోపాటు దాదాపీర్ మృతదేహం ఇక్కడికి తీసుకొచ్చే పరిస్థితి లేకపోవడంతో తనకున్న పరి చయాల ద్వారా మృతదేహాన్ని అక్కడే అంత్యక్రియలు చేయించే ఏర్పాట్లు చేప ట్టారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఇచ్చిన భరోసా మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్లి సిఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షలు వారి కుటుం బానికి మంజూరు చేయించా రు. ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబానికి ఎమ్మె ల్యే అనంత వెంకట రామి రెడ్డి చేతులు మీదుగా చెక్కు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాదజత కుటుంబీకులు సీఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

పథకాల సాధనే లక్ష్యంగా విద్యార్థులను ప్రోత్సహించండి - విసి రంగజనార్ధన్

అనంతపురం సిటీ, ఆగస్టు 22 ప్రభాతవార్త

జెఎన్‌టియు పరిధిలోని కళాశాలల్లో పథకాల సాధనే లక్ష్యంగా విద్యా ర్థులను ప్రోత్సహించాలని విసి రంగ జనార్ధన్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఫిజి కల్ డైరెక్టర్లకు సూచించారు. జెఎన్‌టియుఏ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జెఎన్‌టియు పరిధిలోని పలు కళాశాలల ప్రిన్సిపాల్స్, ఫిజికల్ డైరెక్టర్లతో విసి రంగ జనార్ధన్ అధ్యక్షతన 14వ ఫోర్త్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. 2023-24 సంవత్సరానికి సంబం ధించి వివిధ క్రీడలను నిర్వహించాల్సిన కళాశాలలు తమ క్రీడల అభివృద్ధికి సంబంధించి స్పోర్ట్స్ కౌన్సిల్‌కు వివరించారు. ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో ఎక్కువ పథకాలు సాధించే దిశగా ప్రణాళి కల రూపకల్ప చేయాలని సూచించారు. ఇందులో అవసరమైన ఆర్థిక వనరుల కు ఈ సందర్భంగా అనుమతించారు. సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పథకాలు సాధించే విద్యార్థులకు నగదు ప్రోత్సాహ కాలు అందిస్తా మని పేర్కొన్నారు. రానున్న కాలంలో యూనివ ర్సిటీలో మొదటి సంవత్స రం స్పోర్ట్స్ పిరియడ్‌ను కచ్చితంగా అమలు చేస్తామని, విద్యార్థుల పతిభను గుర్తించి వారికి మంచి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగాస్పోర్ట్స్ కౌన్సిల్‌కు సంబంధించిన ఆర్థిక బడ్జెట్‌ను స్పోర్ట్స్ కౌన్సిల్ సబ్జెక్టును బోజిరెడ్డి ప్రవేశ పెట్టారు. సమావేశంలో రెక్టారు విజయ్‌కుమార్ రిజిస్ట్రార్ శశిధర్‌తో పాటు పలు కళాశాలల ప్రిన్సి పాల్స్, పలువురు డైరెక్టర్లు, పలు వురు పిఈటిలతోపాటు పిఆర్‌ఓ రామశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పలు కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో విసి రంగజనార్ధన్

అక్రమంగా రోడ్డు నిర్మించ వద్దు

- మహిళా రైతు వేసిన రిట్ పిటిషనర్‌పై హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

అక్రమంగా రోడ్డు నిర్మించ వద్దు మహిళా రైతు వేసిన రిట్ పిటిషనర్‌పై హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు మహిళ్రా రైతు కె.భారతమ్మ తెలిపారు. వివరాల మేరకు.. సత్యసాయి జిల్లా తలుపుల మండలం కొత్త పూలవాండ్లపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు కె.భాం తమ్మకు సంబంధిం చిన పెద్దన్నవారి పొలం పరిధిలోని సాగు భూమిలో కొత్త పూలవాండ్లపల్లి నుంచి పెద్దన్నవారి పల్లె వరకు రహదారి ఏర్పాటుకు గాను నా పొలంలోని హరిజన వాడ గుడ్డం నుంచి సంబంధిత అధికారులు నాతో ఎటువంటి అ నుమతి తీసుకోకుండా, నోటిఫికేషన్ ఇవ్వకుండా అక్రమంగా రోడ్డు వేయడం చట్ట విరుద్ధమని, వ్యవసాయ భూ మి ప్రక్కన కాకుండా సాగు భూమి మధ్య లో రోడ్డు వేసి తనకు నష్టం కలిగిస్తున్నారని అధికారులకు ఎన్ని సార్లు విన్న వించుకున్నా పెడచెవిన పెట్టడంతో న్యాయ వాది ద్వారా విజయవాడలోని రాష్ట్రస్థాయి అత్యున్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరి గింది. ప్రైవేట్ ఆస్తి అని తెలిసినా కూడా అధికారులు చట్టబద్ధమైన ప్రక్రియ పాటించకుండా సాగు భూమి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టడం, పిటిషనర్ యొక్క హక్కులను కాలరాయడమేనని భూ సేకరణ, పునరావాసం, పునరావాస చట్టం 2013 నిబంధనలను ఉల్లంఘించారని పిటిషనర్ హైకోర్టులో తన న్యాయవాది ద్వారా రిట్‌పిటీషన్ దాఖలు చేశారు. ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుం డా న్యాయపరమైన పరిహారం అందించకుండా అధికా రులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ రైతులకు చెందిన సాగు భూమిలో రోడ్డు వేసేందు కు ప్రయత్నిస్తున్నారని, చట్టబద్ధమైన హక్కులను హరిస్తున్నారని పిటిషనర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఏకీభవించిన రాష్ట్ర సర్వో న్నత న్యాయస్థానం పిటిషనర్‌కు సంబంధించిన 12 ఎకరాల వ్యవసాయ భూ మిలో రోడ్డుకు సంబంధించిన పనులు చేపట్టరాదని గురువారం స్టే విధించారు.

పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసుల పహారా నడుమ వైకాపా మద్దతు గుత త్తేదారు తిరిగి పనులు ప్రారంభించారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి తన అనుచ రులతో హైకోర్టులో కేసు దాఖలు చేశారు. దీంతో జూనియర్ కళాశాల కాం పౌండ్ వాల్ నిర్మాణంపై హైకోర్టు రెండు వారాల స్టే విధిస్తూ సర్వశిక్ష అభియాన్ శాఖ కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. 2022 మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డు విస్తీర్ణానికి స్థలం వదిలి నిర్మిం చాలని సంజీవనగర్‌కాలనీవాసులు హైకోర్టును ఆశ్రయించడంతో నిర్మాణాలపై స్టే విధించినట్లు జె.సి ప్రభాకర్‌రెడ్డి తరుపు న్యాయవాదులు తెలిపారు. నిర్మాణం పనులు వెంటనే నిలబెట్టకపోతే కోర్టు దిక్కార కేసుతో పాటు ప నులు అడ్డుకుంటామని జె.సి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.

కనీ వినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదరి టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కనీ విని ఎరుగని రీతిలో సంక్షేమ పథ కాలు ప్రవేశ పెట్టామని ఎమ్మె ల్యే డా.పివి.సిద్దారెడ్డి తెలిపా రు. మంగళవారం గాం డ్లపెం ట మండల పరిధిలోని కటారు పల్లి గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన సచివాల యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. గత సార్వ త్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూచా తప్పకుండా అమలు పరుస్తున్నారని తెలి పార